# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 13 డిసెంబరు, 2024 | పేజీలు : 5





నిరుద్యోగులకు మోదీ సర్కార్ మొండిచెయ్యి

## ఆటోలో ‘ప్రయాణం’

# అటో.. ఇటో!

### పరిమితికి మించి ఆటోలో ప్రమాదం..




**ప్రజాపక్షం/నందికొండ:** ఆటోలలో పరిమితికి మించి జనాలను ఎక్కించడం ద్వారా ప్రమాదాలు జరిగి అనేక ప్రాణాలు గాల్లో కలుస్తున్నా,గాయాల పాలై అంగవైకల్యం వస్తున్నా ప్రజల్లో,ఆటో ఓనర్లు, డ్రైవర్లలో మార్పు రాకపోవడం బాధాకరం ప్రతిరోజు ఏదో ఒకచో ట ఆటోలో ప్రయాణం ప్రమాకరంగా మారు తున్నా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణం చేస్తున్నారు. ఆటో నిర్వాహకులు నిబంధనలు పట్టించుకోకుండా ఎక్కువ మందిని ఎక్కించుకొని సొమ్ము చేసుకుంటున్నారు.కాసులకు కక్కుర్తిపడి ఆటో డ్రైవర్లు, కుటుంబాలు గడవ క రోజు వారి పనుల కోసం ప్రజలు, అధిక మొత్తంలో ఆటోలలో ఎక్కించడం, ఆటోలు అతి వేగంగా వెళ్ళడంతో ఆటో ప్రమాదాలు జరుగుతున్నాయి.రహదారి ఏదైనా ఆటోలలో ఎక్కేవారిది,నడిపేవారిది ఒకటే దారిగా మారింది.ఎక్కడ చూసినా ఒక్కో ఆటోలో 20 నుండి 30 మంది ఎక్కడ సందుంటే అక్కడ ఇరుక్కుని కూలీలు,పిల్లలు, ప్రయాణికులు ఆటోలలో ప్రయాణం చేయడం నిత్యం కనిపిస్తుంది. ఈ పరిమితికి మించి ప్రయాణాలపై పోలీసులు అక్కడక్కడ చర్యలు చేపట్టినా పరిస్థితిలో మార్పు మాత్రం రావడం లేదు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక పైలాన్ కాలనీ కొత్త బ్రిడ్జిప్రక్కన అంతర్రాష్ట్ర సరిహద్దుతనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా బుధవారం రాత్రి పరిమితికి మించి ప్రయాణికులతో వేగంగా వెళుతున్న ఆటోను స్థానిక ఎస్ఐ సంపత్ గౌడ్ ఆపి కూలీలకు,డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.అతివేగం,ఓవర్ లోడ్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని సూచించారు. పరిమితికి మించి ఆటోలలో ఎక్కడం,అతివేగంతో స్కూల్ పిల్లలను కూలీలను ఎక్కించుకొని హద్దు,అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టుగా నడపడం, కూలి కోసం వెళ్లి మీ ప్రాణాలను పణంగా పెట్టొద్దని,మీ పిల్లలను కూడా పరిమితికి మించి ఆటోలలో పంపవద్దని కౌన్సెలింగ్ చేసి కేసు నమోదు చేశారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ప్రజాపక్షం/మోటకొండూర్:** క్రీడలు మానసిక ఉల్లాసం కల్గిస్తాయని, శరీర దారుఢ్యం కల్గుతుందని మోటకొండూరు మండల స్పెషల్ ఆఫీసర్ నామా శ్రీధర్ తెలిపారు. ఆయన గురువారం మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన సందర్భంగా 2024/25 సిఎం కప్ గ్రామీణ క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు చదువుతో క్రీడలలో నైపుణ్యం పెరుగుతుందని ప్రజలు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఇందిర, తహసిల్దార్ శాంతలాల్, ఎంపిఓ చంద్రశేఖర్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కలకోటి రాజగోపాల్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అండాలు, గందమల్ల విశ్వరూపం, నాతి మల్లేశం, చోళ్ళేటి శ్రవణ్ కుమార్, ఎండీ.ఫరూక్, బొట్ల శ్రీలత, రమేష్ పాల్గొన్నారు.

## ఆంగ్లభాషపై పట్టు సాధించాలి




**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆంగ్లం వర్కుషాపులో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు, ఇంగ్లీష్ సాహిత్యో ధారకుడు సి.పి బ్రౌన్ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో ఇంగ్లీష్ వర్కుషాపు పేరిట క్విజ్, రైమ్స్, ప్రిపోజిషన్స్, స్కిట్, డైలాగ్స్, గ్రామర్ విషయాలలో విద్యార్థులకు క్షుణంగా వివరించారు. భాషపై పట్టు సాధించేందుకు నిత్యం సాధన చేయాలన్నారు. బోధన సులభతరం, దైనందిన వ్యవహారాలను ఆంగ్లంలో ఉచ్చరించటం సులభం అవుతుందని, ఆంగ్లబాషపై పట్టు సాధించడం ద్వారా పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.మార్కేండేయ, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు



**ప్రజాపక్షం/ మర్రిగూడ :** చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మర్రిగూడ ఎస్ఐ హెచ్చరించారు, గురువారం మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధి లో మైనర్ లు డ్రైవింగ్ చేయడంపై అదే విధంగా త్రిబుల్ రైడింగ్ చేసినవారిని పట్టుబడి చేసి కేసులు నమోదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారి తల్లి తండ్రుల ను పోలీస్ స్టేషన్ కి పిలిచి వారి సమక్షం లో కౌన్సలింగ్ నిర్వహించి చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు. అలాగే మండల పరిధి లో చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూదని సూచించారు.

## పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంచాలి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న అధ్యాపకుల పదవి విరమణ వయోపరిమితిని 65కు పెంచాలని అధ్యాపకులు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవికి గురువారం వినతి పత్రం సమర్పించారు. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల కొరత కారణంగా పరిశోధనల్లో స్తబ్దత నెలకొన్న దృష్ట్యా పెంపు నాణ్యమైన విద్యను పరిశోధనలను అందించడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధురి, డాక్టర్ సబీనా హెరాల్డ్, డాక్టర్ శివరాం డా తిరుమల, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ శ్వేత,డాక్టర్ జయంతి, డాక్టర్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలో తెలుగు పాఠాలు




**ప్రజాపక్షం/నూతనకల్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులకు తెలుగు చెరువు పాఠ్యాంశాన్ని క్షేత్ర పర్యటన చేస్తూ పాఠ్యాంశాన్ని తెలుగు ఉపాధ్యాయులు బోధించారు. మండల కేంద్రంలోని శంభుని చెరువు ప్రత్యేక్షంగా విద్యార్థులకు చూపిస్తూ చెరువుతో పశుపక్షాదులకు తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు, చేపల పెంపకం, అన్ని వృత్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చెరువులో కొంగలు, బుడిబుంగలు, చేపలు, జనిగుల, రేగడిమట్టి, అలుగు, తూముల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాస రాంకుమార్ రెడ్డి, శనగాని ఎల్లయ్య, పిట్టల మంగమ్మ, నాగిరెడ్డి, ఉమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**ప్రజాపక్షం/దేవరకొండ:** పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మునిసిపల్ లెవెల్‌లో సిఎం కప్ 2024 ఆటలలో భాగంగా కబడ్డీ, వాలిబాల్, కోకో ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా చేతుల మీదుగా బహుమతులు అంధజేయడం జరిగింది. సిఐ నర్సింహులు,మునిసిపల్ కమిషనర్ సుదర్శన్, ఎంపిడివో డానియల్, ఎంఈవో మాతృనాయక్, ఏఈ రాజు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, మేనేజర్ రాకేష్, ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, మునిసిపల్ సిబ్బంది, సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేడు జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు



**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలోని ఆమనగల్ గ్రామంలోని జాన్ పహాడ్ సైదులు బాబా దర్గా దగ్గర ఉర్సు పండగను శుక్రవారం అంగరంగ వైభవంగా జరుగుతుందనీ ఉర్సు నిర్వాహకులు అన్నారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దర్గా ఉర్సుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని పేర్కొన్నారు.మండలంలోని బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆహ్లాదకర వాతావరణంలో అల్లా కృప పొందవచ్చని అన్నారు.



## మీడియా ప్రతినిధుల వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పట్టణంలోని మార్కండేయ నగర్ కాలనీకి చెందిన కాకోజి టీవీ న్యూస్ రిపోర్టర్ కూరపాటి రాము వివాహ మహోత్సవానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌లతో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక వెంకటేశం, పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటేశం, పలువురు రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పోచంపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవ కుమార్ కూరపాటి బాబు, అంకం పాండు, కూరపాటి భాస్కర, జోగు శ్రీనివాసు, కూరపాటి వెంకటేశం ఉన్నారు.

## ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురారిశెట్టి ప్రభాకర్ (ప్రభు సేటు) అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మురారిశెట్టి మల్లేశం పాల్గొన్నారు.

## సిఎం కప్ -2024 క్రీడలు

**ప్రజాపక్షం/వలిగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ 2024లో బాగంగా వలిగొండ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలోని మండల స్థాయిలో నిర్వహించిన వాలీబాల్, ఖోఖో, మరియు కబ్బడి పోటీలు నిర్వహించారు. వలిగొండ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, ఎస్సై యుగంధర్ గౌడ్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మోడల్ స్కూల్ విద్యార్థులు వాలీబాల్, ఖోఖో భాల బాలికలు మొదటి బహుమతి , కబడ్డి బాలికలు ద్వితీయ బాహుమతి పొందారని మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ జి.ఐలయ్య తెలిపారు. వీరిని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాహీమున్నీస బేగం అభినందించారు.




## రాజకీయ భిక్ష పెట్టిందే గొంగిడి దంపతులు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధా ఆమె భర్త ఎరుకల హేమేందర్ గౌడ్‌కు రాజకీయ భిక్ష పెట్టిందే ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, సీనియర్ నాయకులు మిట్ట వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఆరె శ్రీధర్ గౌడ్‌లు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పదేళ్లలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు ఎక్కడ అవినీతికి పాల్పడలేదని, నిరంతరం ప్రజాసేవ కోసమే పని చేశారన్నారు. కానీ మున్సిపల్ చైర్ పర్సన్ సుధా భర్త హేమేందర్ గౌడ్



తనకున్న అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. పందుల పేరు, కోతుల పేరు చెప్పుకొని హేమేందర్ గౌడ్ మున్సిపల్‌లో లక్షల రూపాయల బిల్లును స్వాహా చేశారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత సాయి, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు వాసం రమేష్, పట్టణ కార్యదర్శి శిఖ శ్రీనివాస్ ఉన్నారు.

## క్రైస్తవుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్రంలోని క్రైస్తవుల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఐఎన్‌టియుసి రాష్ట్రప్రధానకార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని న్యూలైఫ్ సిలోయం చర్చిలో హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా యరగాని నాగన్న గౌడ్ హాజరై మాట్లాడారు. ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల క్షేమాభివృద్ధికై ప్రభుత్వం కోట్లాదిరూపాయాలను వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. క్రైస్తవుల కొరకై హుజూర్ నగర్‌లో రూ. 75 లక్షలతో బరేల్ గ్రౌండ్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రైస్తవుల మరింత సంక్షేమానికై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ద్వారా ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మామిడి సంసోను,జి.దేవిడ్‌రాజు,కృపానందం,టి.సధాకర్,ఇమ్మానియేల్,దేవదానం, యాకోబ్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మిల్లులకు ధాన్యాన్ని సరఫరా చేయాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** రైతుల నుండి కొనుగోలు చేసినటువంటి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు సరఫరా చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు పిఏసిఎస్ సిఈవో వల్లా తిరుపతిరెడ్డికి సూచించారు. గురువారం ఆయన మండల పరిధిలోని చింతకుంట్ల వద్ద ఏర్పాటు చేసిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రం ఇంచార్జీకి సూచించారు. అనంతరం సాయిలక్ష్మీ, సాయి శ్రీనివాస, సాయి నారాయణ పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులను తనిఖీ చేసి సిఎంఆర్ విషయంలో ఆలసత్వం వహించకూడదని మిల్లు యజమానులకు సూచించారు. కొనుగోళ్లలో నల్లగొండ జిల్లా ప్రథమ



స్థానంలో ఉందని అన్నారు. సిఎంఆర్ విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్లు యజమానులను హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ హరీష్, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, సైదులు, ఏఈవో సురేష్ తదితరులు ఉన్నారు.

## బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఈనెల 15న చౌటుప్పల్‌లో జరిగే జనజాతర బహిరంగ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో హాజ రు కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశంలు అన్నారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా మహాసభలు ఈనెల 15 , 16, 17 తేదీల్లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్నాయని, ఈ సభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు



బలుగూరి అంజయ్య, కల్లూరి నగేష్, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, వేముల సైదులు, ఎండి.రషీద్, పులి భిక్షం, మేడి గణేష్, ఆమనగంటి నగేష్, కూనూరు మల్లేశం, నోముల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, కాటమయ్య పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గుంట్లకండ్ల సంజీవ్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, కూనూరు సాయికుమార్‌గౌడ్, గోదాసు పృధ్వీరాజ్ పాల్గొన్నారు.





## జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలిరండి

**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా బీబీనగర్‌లో జరిగే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి తెలంగాణ ఉద్యమ నాయకులు, రాష్ట్ర నాయకులు అందరూ హాజరు కావాల్సిందిగా గురువారం జిట్టా అభిమానులు పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బీబీనగర్ మండల కేంద్రంలో నిర్మించే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు సోమారం శంకర్, మద్దూరి జంగయ్య, చీలకమర్రి బసవయ్య, భూదాన్ పోచంపల్లి మండల నాయకులు కొమ్ము భను చందర్, నరేందర్ రెడ్డి, రామిడి యాదిరెడ్డి, మైసగోని వెంకటేశం, బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్,షైనీ, సతీష్ పాల్గొన్నారు.

## మోహన్‌బాబును అరెస్ట్ చేయాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో మోహన్ బాబు జర్నలిస్టులపై దాడిని నిరసిస్తూ రాస్తారోకో చేశా రు. వార్త కవ



రేజ్ కోసం వెళ్ళిన టీవీ9, టీవీ5, జర్నలిస్టులపై దాడి చేశారు. జర్నలిస్టులకు ట్రీట్మెంట్ మోహన్ బాబు చేయించాలని, మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కొండా శ్రీకాంత్, కలకొండ సంజీవ మాట్లాడుతూ దేశం, రాష్ట్రాలలో జర్నలిస్టులపై అనేక రకాల ముసుగులో దాడులు జరుగుతున్నాయన్నారు. మండల జర్నలిస్టులు పాలకూర్ల యాదయ్య, కొండ శ్రీనివాస్, పి.నరసింహ, చిలివేరు వీరేశం, చిలివేరు సంజీవ, అంజయ్య, పాషా, నాగార్జున, సాయికుమార్, ఉప్పల వెంకటేశం, రమేష్, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన కడవంచి సాయమ్మ, గంగమ్మ, లక్ష్మమ్మల లకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి అన్నారు. గురువారం మండలంలోని దోసపహాడ్ ఆవాసం బుడిగజంగాల కాలనీలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పర్వతం నాగమ్మ, మల్లయ్య, నాగయ్య, రాములు, సోములు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన భార్యభర్తలు వనమాల వెంకటేశ్వర్లు, ధనలక్ష్మీ లు ఇటీవల రోడ్డు ప్రమా



దంలో మరణించడంతో గ్రామానికి చెందిన అభ్యుదయ యువజన సమైక్య యూత్ సభ్యులు వారి పిల్లలకు రూ. 16వేల ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రేగుల మహేందర్, మాజీ అధ్యక్షులు దయా యాదవ్, హనుమంతు, కారుపోతుల సంతోష్ కుమార్, కొడిదల రాజు, మబుల్, ప్రవీణ్, మురళి, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

## నైట్ వాచ్‌మెన్ పోస్ట్‌కు దరఖాస్తు

ప్రజాపక్షం/ నాంపల్లి: మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహంలో నైట్ వాచ్మెన్ పోస్టుకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి మల్లికార్జునరావు గురువారం తెలిపారు. ఈ పోస్టుకు మండలంలోని 35 సంవత్సరాలకు పైబడి పదవ తరగతి పాస్ అయిన మహిళలు నేటి నుండి 15వ తారీకు లోపు మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## నేడు అల్లం కిరణ్ వర్ధంతి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అల్లం కిరణ్ 17వ వర్ధంతి సభను పట్టణంలోని లోటస్ హైస్కూల్‌లో నేడు నిర్వహిస్తున్నట్లు అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కేతపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అల్లం కిరణ్ ఆలోచన విధానానికి తగ్గట్లుగానే 2009 నుంచి విద్యార్థులకు శాస్త్ర దృక్పదం పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఒక మిత్రుడిగా విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్, ఎస్సే రైటింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. అల్లం కిరణ్ వర్ధంతి సభ కార్యక్రమానికి మాజీ ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ, ప్రముఖ నవలా రచయిత అల్లం రాజయ్య, ఎనిమిది మంది సైంటిస్టులు హాజరవుతారని అన్నారు. కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులతోపాటు మేధావులు, పత్రికా విలేకరులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

## డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లోని ఆయా వార్డుల వారీగా వెలువరించిన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఇన్‌చార్జి ఎంపీడీవో రమేష్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రాఫ్టింగ్ పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 13 సాయంత్రంలోగా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు రూపంలో అందించాలన్నారు. కార్యక్రమంలో కరుణాకర్‌రావు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లింగాల ఎల్లయ్య తొమ్మిదవ వర్ధంతి

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ లింగాల ఎల్లయ్య తొమ్మిదవ వర్ధంతి గురువారం యాదగిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల కార్యదర్శి కలిపెలి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బంగారు పాల్గొన్నారు.



## వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి మాస కళ్యాణం



ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్: మున్సిపాలిటి పరిధిలోని పిల్లలమర్రిలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఉదయం ఉత్సవమూర్తులకు అర్చకులు రఘువరన్ ఆచార్యులు మాస కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ గూకంటి రాజాబాబు మాట్లాడుతూ ప్రతినెల వైభవంగా మాస కళ్యాణం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈనెల 16 నుండి ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఆలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గోదాదేవి అమ్మవారు అనతిచ్చి తిరుప్పావై పాశురాలను పటిస్తూ అనునిత్యం ఆధ్యాత్మిక వాతావరణంలో దేవాలయ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలన్నారు. ప్రతి శుక్రవారం స్వామివారికి విశేష పుష్పాలంకరణ సేవ, ప్రతినెల ఏకాదశి పర్వదినాన శాంతి కళ్యాణం, రెండవ శనివారం సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి సహస్ర దీపాలంకరణ సహిత ఊంజల్ సేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడుంబై సారిక, గూగంటి స్వరూపారాణి, గవ్వ అహల్య, సువర్ణ, అంకం భిక్షం, మల్లీశ్వరి, గవ్వ జానకిరెడ్డి, విజయలక్ష్మీ, భక్తులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట: గురుకులాల్లో నెలకొన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు గురుకుల పాఠశాలలు, కళాశాలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలు పక్కా భవనాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ఒక ప్రాంతంలో మంజూరైన గురుకులం అక్కడ స్వంత భవనం నిర్మించకపోవడం, అద్దె భవనాలు దొరకపోవడంతో ఇతర ప్రాంతాలకు మార్చాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఎస్ గురుకులంలో వాటర్ ట్యాంక్ లేకపోవడంతో డైరెక్ట్ మోటార్ సహాయంతో విద్యార్థులు నీటిని వాడుకుంటున్నారని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు బెంచీలు లేకపోవడంతో నెలపై కూర్చుంటున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బాణోతు వినోద్ కుమార్, నాయకులు శ్రీను నాయక్, వినయ్, శ్రవణ్, సుమన్ పాల్గొన్నారు.

## ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలి



ప్రజాపక్షం/మోతె: మండలంలోని రావిపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి అనుమతులు రద్దు చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఫ్యాక్టరీ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల మద్దతుతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండ గ్రామాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీలకు అనుమతించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మిస్తే చుట్టు పదికిలోమీటర్ల మేర ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. పచ్చని పంట పొలాల్లో ఫ్యాక్టరీ నిర్మించి విషవాయువులను చిందించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదన్నారు. మనుషుల ప్రాణాలు, పశుపక్షాది జీవరాశులను నాశనం చేసే హక్కు ఏ రాజ్యాంగం మీకు కల్పించిందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే రోజుకు 7.50లక్షల లీటర్ల నీరు వినియోగిస్తే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు. పాలేరు జలాలపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు బోర్లు, బావులు ఎండిపోయి వలసలు పోయే ప్రమాదం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసిన తరువాతనే పనులు చేయాలని పార్టీ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, నాయకులు కారింగుల వెంకన్న, రైతులు కాకి నారాయణ రెడ్డి, కాకి సురేందర్ రెడ్డి, పానుగంటి మల్లారెడ్డి, పాపిరెడ్డి, నరసింహారావు, లింగయ్య, రవీందర్ రావు, గోపాల్ రెడ్డి, కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్ కుమార్, పేర్ల నాగయ్య, సయ్యద్ పాల్గొన్నారు.

## గోదావరి జలాల కోసం మరమ్మతులు




ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో గోదావరి జలాలు మోటకొండూర్ మండలంలో నిండి చాడ, కొండాపురం మీదుగా అతి త్వరలో మండల కేంద్రంలోని వీర్ల చెరువులోకి రావడం జరుగుతుంది. గోదావరి జలాలు సులువుగా వీర్ల చెరువులోకి రావడానికి రాయిపల్లి దగ్గర ఉన్న మోరీలను(తలుపులను) చెట్లను జేసీబీ సాయంతో మరమత్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, నాయకులు ముద్దసాని సిద్ధులు, కట్టేకోల హన్మంతు, బత్తిని ఉప్పలయ్య, తండ శ్రీశైలం, మామిడి మోహన్ రెడ్డి, ఎద్దు వెంకన్న, ఎలగందుల శ్రీను పాల్గొన్నారు.



## డంపింగ్‌యార్డులో ఇబ్బందులు లేకుండా చర్యలు: ఎంఎల్ఎ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని డంపింగ్‌యార్డు వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని డంపింగ్‌యార్డును ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో డంపింగ్‌యార్డు వల్ల ప్రజలు కాలుష్యంతో, దుర్వాసనతో ఇబ్బందులు పడేవారని, కాని తాను పలుమార్లు డంపింగ్‌యార్డును పర్యవేక్షించడం వల్ల ఇబ్బందులు తొలగింపచేశానన్నారు. తడి చెత్తను కంపోస్ట్ ఎరువును, పొడి చెత్తలోని ప్లాస్టిక్, కవర్లను వేరు చేసి ఉపయోగకరంగా మారుస్తున్నామన్నారు. ప్రజలు తమ ఇంట్లోని చెత్తను తడి, పొడిగా వేరుచేసి ఇంటి వద్దకు వచ్చే చెత్త బండిలో వేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతత



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: శ్రీ మద్భగవద్గీత పఠనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ మద్భగవద్గీత మైసూరు దత్తపీఠం గణపతి సచ్చిదానంద స్వామి శిష్యురాలు బోనగిరి విజయ్ కుమార్, నాగలక్ష్మీ లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో భగద్గీత జయంతి వారోత్సవాల సందర్భంగా సామూహిక శ్రీ మద్భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగంలో దైవ నామస్మరణతోనే మోక్షం లభిస్తుందన్నారు. ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రహ్మండ్లపల్లి మురళీధర్, బ్రహ్మయ్య, సోమ య్య, వెంకటేశ్వర్లు, అశోక్, విద్యాసాగర్, బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

## 15న జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: ఈనెల 15న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక జరుగుతుందని అడ్ హక్ కమిటీ చైర్మన్ ఆర్ భూలోక రావు, కన్వీనర్ కర్తయ్యలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 70కిలోల లోపు, బాలికలు 65కిలోల లోపు బరువు ఉండాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు జనగామలో త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కబడ్డీ అడ్ హక్ కమిటీ సభ్యులు అల్లం ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ జానీ, రమేష్ పాల్గొన్నారు.

## క్రీడలలో ఎన్‌జి కళాశాల విద్యార్థులు సత్తా

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: ఇంటర్ యూనివర్సిటీ క్రీడలలో వివిధ విభాగాలలో నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు సత్తా చాటారు. గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో జరిగిన కోకో మహిళ విభాగంలో జి. మౌనిక , జీ. స్వాతి , కోకో పురుషుల విభాగంలో బి. అనిల్ బి. వినయ్ వి .ఈశ్వర్ కే. శివకుమార్ లు, హాకీ విభాగంలో కే .మహేష్ , ఆర్. లింగస్వామిలు, వాలీబాల్ విభాగంలో ఎస్. రాధాకృష్ణ ఎంపిక కావడం జరిగింది. వీరంతా త్వరలో చెన్నైలో జరగబోయే సౌత్ జోన్ క్రీడా పోటీలలో కోకో హాకీ ,వాలీబాల్ క్రీడలలో మహత్మా గాంధీ విశ్వవిద్యాలయం జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. ఉపేందర్, ఇంచార్జి పిడి ఆదె మల్లేశం తెలిపారు. ఎన్సిసి ఆఫీసర్ చిలుముల సుధాకర్, అధ్యాపకులు డాక్టర్ మునిస్వామి డాక్టర్ భట్టు కిరీటం, డాక్టర్ అంకుష్, డాక్టర్ వెల్దండి శ్రీధర్ విద్యార్థులను అభినందించారు.





## గణిత టాలెంట్ పరీక్షలో రాష్ట్ర స్థాయికి ఎంపిక

**ప్రజాపక్షం/గుండాల:** బుధవారం జరిగిన జిల్లా స్థాయి గణిత టాలెంట్ పరీక్షల్లో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న చిటుకల శివ సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రాము గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థికి గైడ్ చేసిన ఉపాధ్యాయులు దరశథ, సురేష్ లకు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## శ్రీకృష్ణా, రుక్మిణీ కల్యాణం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం ఆలయ అర్చకులు శ్రీనివాస్, వేణు చార్యుల ఆధ్వర్యంలో సుదర్శన యాగంలో భాగంగా రుక్మిణీ శ్రీకృష్ణుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు. గోవిందా నారాయణ హరే నామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాస్‌శర్మ, కాటూరి ఆనంద చార్యులు, కృష్ణమాచార్యుల, అనిల్ శర్మ, రామచంద్రు, శ్యామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎల్ 16 ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయించాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** సాగర్ ఎడమ కాలువ కింద ఎత్తిపోతల పథకం ఎల్ 16 ట్రాన్స్‌ఫార్మర్ మరామాతులు చేయించాలని మాజీ వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు. లిఫ్ట్ కింద సుమారు 11 వందల ఎకరాలకు నిరందించే ఎల్16 ను పట్టించుకోవడంతో వ్యవసాయ సాగు చేసే రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతు చేయించాలని సూచించారు

## బీమాతో భరోసా



**ప్రజాపక్షం/ రామన్నపేట:** బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు భరోసానిస్తుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రాస అశోక్ కుటుంబానికి రూ.2లక్షల బీమా చెక్కును ఆయన కుటుంబసభ్యులకు అందచేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభం పాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణను నిలిపి వేయాలి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** రోడ్డు ఆక్రమణను నిలిపి వేసి, తమకు న్యాయం చేయాలని సూర్యనగర్ కాలనీ మూడవ లైను వాసులు కోరారు.గురువారం పట్టణంలోని సూర్య నగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాలనీ వాసులు మాట్లాడుతూ.సూర్య నగర్ కాలనీలో మూడవ లైను ఉత్తరం వైపు 30 ఫీట్ల రోడ్డును ఊట్కూరు యాదగిరి రెడ్డి , ఊట్కూర్ అంజిరెడ్డి లు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేస్తున్నారని, ఈ నిర్మాణాన్ని ఆపుటకు వెళ్ళినప్పుడు, కాలనీ వాసులపై దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ, నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రోడ్డు లో 1993 సంవత్సరం నుండి ఇప్పటి వరకు రాకపోకలు సాగుతున్నాయని, సర్వే నెంబర్ కొలవడానికి సమయం అడిగిన ఇవ్వకుండా, నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి తమ రోడ్డుని తమకు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాలనీ మూడవ లైను వాసులు జిట్ట రాములు, సత్తయ్య, సరళ ,శ్రీజ, రమ, మేక పద్మ, హరిత ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్ఎంను కలిసిన ఎంప్లాయిస్ యూనియన్ నేతలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** టిజిఎస్ ఆర్ టి సి సంస్థలో నల్లగొండ రీజినల్ మేనేజర్ గా నిజామాబాద్ రీజియన్ నుండి బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించిన కె జానీరెడ్డి, డిస్పెన్సరీకి నూతనమెడికల్ ఆఫీసర్ గా నియమించబడిన డాక్టర్ వి లింగస్వామిలను నల్లగొండ రీజియన్ ఎంప్లాయిస్ యూనియన్ బృందం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలుతెలిపారు.ఆర్టిసి సంస్థ బలోపేతం కోసం యూనియన్ కృషి చేస్తుందన్నారు. అదే విదంగా రీజినల్ పరిధిలో కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ రెడ్డి , రాష్ట్ర సహాయ కార్యదర్శి బాసాని వెంకటయ్య, రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు కె జమాల్ గౌడ్,ఎన్ ఆర్ సి రాజు, నల్లగొండ డిపో అధ్యక్ష, కార్యదర్శులు వివిస్ రెడ్డి, ఏ ఎల్‌స్వామి లతో పాటు ఎస్ కె హసన్ బాబా, బి లూర్దమ్మ, బి శంకరమ్మ, బి లింగయ్య, కె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో విగ్రహాన్నిఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోం

**ప్రజాపక్షం/కోదాదరూరల్:** కోదాడ మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి పాలకి అర్జున్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలంలో సన్నహాలు చేస్తున్నందున మండల అధికారులు జోక్యం చేసుకుని విగ్రహాన్ని ఏర్పాటు చేయవద్దంటూ గ్రామానికి చెందిన పలువురు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలంలో విగ్రహాలు పెట్టడం ద్వారా మరికొంత మంది వేరే విగ్రహాలను పెడతామంటూ వర్గపోరు ఏర్పాటై లేనిపోని అల్లర్లుజరిగి ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఘర్షణలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. అధికారులు కలుగజేసుకుని ప్రభుత్వ స్థలంలో విగ్రహాన్ని పెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ స్థలంలో పెట్టుకుంటే ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఉండదని వారి దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం అందజేసిన వారిలో ముత్తవరపు రవి, చౌడం వెంకట్రామయ్య, పత్తిపాక శ్రీను, చాపల రాముడు, శీలం వెంకన్న, పిట్టల సైదులు, సురేష్, బండ్ల యాదయ్య, ముంద్రా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ ప్రభుత్వాసుపత్రి నిర్మాణ పనులు చేపట్టాలి



**ప్రజాపక్షం/కోదాడ:** బిఆర్ఎస్ ప్రభుత్వం కోదాడ 100 పడకల ఆసుపత్రికి 29 కోట్లు మంజూరు చేస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తామే చేసినట్లు ముగ్గురు మంత్రులు ఆర్భాటంగా శిలాఫలకం వేసి ఇప్పటి వరకు పనులు మొదలుపెట్టకపోవడం పట్ల బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు బెజవాడ శ్రావణ్, బిఆర్ఎస్ కౌన్సిలర్ శిరీష కార్యకర్తలతో కలిసి శిలాఫలకం ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులు ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. కోదాడ పరిసర ప్రాంతాల నుండి నిత్యం వందలాది మంది నిరుపేద రోగులు ఈ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వస్తుంటారని, అయితే 16 మంది వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం ముగ్గురే సేవలందించడం శోచనీయమన్నారు. ప్రసూతి వైద్యురాలు లేక నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులు చేయాల్సి వస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నెలలో 50 మంది ప్రసూతి సంఖ్య ఉండగా నేడు ఐదుకు దిగజారిందన్నారు. ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తుందని, వారం రోజుల్లోగా ప్రసూతి వైద్యురాలిని, ఇతర వైద్యులను భర్తీ చేయకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుడముల రవికుమార్, శిరీష, శ్రీను, ప్రతిమ, మరియమ్మ, వేణు, ఉపేందర్, తరుణ్, భవాని, నాని, బోసుబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలు దేశానికే ఆదర్శం




**ప్రజాపక్షం/గుండాల:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు, సుద్దాల గ్రామశాఖ ఉపాధ్యక్షులు నాయిని కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రైతు బంధు, రైతు భరోసా, సన్నాలకు రూ. 500బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, పెన్షన్లు, గృహ లక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలతో దేశానికే కాంగ్రెస్ పార్టీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా పాలన ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్క పేద మధ్య తరగతి వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అందుబాటులోకి తీసుకువస్తుందని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అర్హులైన ప్రైవేటు టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లను అందజేయాలని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజు యాదవ్ కోరారు. గురువారం హుజూర్‌నగర్‌లో ప్రైవేటు టీచర్ల సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గతంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని భారీనీటిపారుదల,పౌరసరఫరాల శాఖామాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డికి,సూర్యాపేట జిల్లా కలెక్టర్, హుజూర్‌నగర్ ఆర్డీఓ,తహాశీల్దార్,మున్సిపల్ కమీషనర్,చైర్మన్,వైస్‌చైర్మన్‌లకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టె నాగమణి,మన్నెం నాగరాజు,చికాకోళ్ళ శ్రీనివాస్‌చారి,గొట్టె అంజనేయులు,విజయ్‌కుమార్,సునీత,ఝాన్సీ,హేమలత,షబానా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిని కాల్చిన దీపం



**ప్రజాపక్షం/కోదాడ:** అయ్యప్పమాల వేసుకున్న ఓ వ్యక్తి పూజ కోసం ఇంటిలో వెలిగించిన దీపం అంటుకుని ఇల్లు పూర్తిగా కాలిపోయిన సంఘటన గురువారం కోదాడలోని సాయినగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా నివాసం ఉంటున్న తొగరు సైదయ్య అయ్యప్పమాల ధరించాడు. కాగా ఇంట్లో పూజ చేసి కుటుంబ సభ్యులతో కలిసి సూర్యాపేటకు ఇరుముడి పూజకు వెళ్లారు. కాగా దీపం అంటుకుని ఇల్లు కాలిపోయింది, దీంతో సుమారు 30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు సైదయ్య వాపోయారు. ఇల్లు కాలిపోతున్న విషయం గమనించిన స్థానికులు ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునే మంటలను ఆర్పివేశారు. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని బాధితుడు సైదయ్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా తొగరు సైదయ్య కోదాడలోని శ్రీరాం చిట్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

## సిఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/చింతలపాలెం:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సిఎం కప్ క్రీడా పోటీలు గురువారం చివరి రోజు కొనసాగాయి. ఈ క్రీడలకు చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి పాల్గొని క్రీడాకారులను పరిచడం చేసుకున్నారు. విద్యార్థులు ఆటల పోటీల్లో గెలుపుఓటములను సమానంగా తీసుకోవాలని, దీంతో పాటు శరీరదృఢత్వం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో భూపాల్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, ఆర్గనైజర్లు, పీడీలు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఓటర్ల ముసాయిదా జాబితా అభ్యంతరాలపై సమీక్ష

**ప్రజాపక్షం/చింతలపాలెం:** ఎన్నికల కమిషన్ రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీల వారిగా పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురణ, అభ్యంతరాలపై ఏమైనా సందేహాలుంటే మాకు ఫిర్యాదు చేయాలని ఎంపీవో భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** రాబోవు స్థానిక ఎన్నికల దృష్ట్యా నార్కట్ పల్లి మండలం ఎంపీడీవో కే ఉమేష్ చారి ఆధ్వర్యంలో డ్రాప్ పోలీస్ స్టేషన్ లపై అన్ని రాజకీయ పార్టీ ల ప్రజా ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు హాజరై సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి చెరుకుపల్లి రామలింగం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నల్ల వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు చెరుకు పెద్దులు,ఎంపీవో సుధాకర్ ,సూపరింటెండెంట్,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు గుణాత్మక విద్యను అందించాలి



**ప్రజాపక్షం/ మర్రిగూడ :** నెలవారి కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా మండలములోని మూడు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కు భాష గణిత సామర్థ్యాల బోధనపై శిక్షణ కార్యక్రమము స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బిట్టు శీను మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశాన్ని కృత్య ధార బోధన చేయాలని ప్రతి విద్యార్థులలో భాష గణిత సామర్థ్యాలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, శివన్న గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శారద, ఎరుగండ్లపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాలతి,రిసోర్స్ పర్సన్స్ ఉదావత్ లచ్చిరాం, రమావత్ విట్టల్, నేనావత్ రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నాయకుని తండాలో ఘనంగా మహా అన్నదానం



**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** మండలంలోని నాయకుని తండాలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో గ్రామ పెద్ద మనుషులు, సహాయ సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ చేతులమీదగా గురువారం ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిచ్యాలు నాయక్, నాగేందర్ నాయక్, దేవుజా నాయక్, మధు నాయక్, స్వామి నాయక్, బాలు నాయక్, శ్రీను నాయక్, రంగసాయి, పాండు నాయక్, కొండా నాయక్, మోతి నాయక్, మునినాయక్, చినియా నాయక్,ముని, స్వాములు బాలు, రమేష్, శంకర్, ముని, రంగసాయి, నరేష్ పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరకాలంగా అనేక అభివృద్ధి పనులు నిలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు పట్టణాభివృద్ధి శాఖ నుంచి రూ.57 కోట్లు మంజూరు కాగా ఎన్నికల కోడ్‌తో పనులు చేపట్టలేదని, కాని ఎన్నికలు పూర్తయి సంవత్సరం అవుతున్నా ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి నిలిచిపోయిన అభివృద్ధి పనులను చేపట్టి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. కార్యక్రమంలో మల్లు గౌతంరెడ్డి, గుణగంటి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహంపై దుష్ప్రచారం చేస్తే సహించం



**ప్రజాపక్షం/ మర్రిగూడ :** బిఆర్ఎస్‌కు చెందిన కొంతమంది నాయకులు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చమని తప్పుడు ప్రచారం చేస్తు ప్రజాప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించమని మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య హెచ్చరించారు.గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తెలంగాణ కొసం ఎన్నో ఉద్యమాలు,1200 మంది విద్యార్థుల బలిదానాల వల్ల చల్లించి పోయిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ నేతృత్వంలో పార్లమెంటులో బిల్లు పెట్టి ప్రత్యేక తెలంగాణ ఇచ్చిందన్నారు.ఇచ్చిన తెలంగాణలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా గులాబీ రంగుతో తెలంగాణ తల్లిని గులాబీ తల్లిగా మార్చారని ఆరోపించారు.ప్రస్తుతం ప్రజాపాలనలో . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని కొంగు నడుముకు చుట్టి పిడికిలి బిగించి బతుకు నిచ్చే తల్లి కట్టు బొట్టు ఉద్యమం స్పూర్తితో ఉండే విధంగా ప్రజలు చెప్పుకునే విధంగా ఆవిష్కరించారు. దీనిపై దుష్ప్రచారం తప్పుడు కూతలు కూస్తే సహించమని హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో మేతరీ శంకర్ ఎలిమినేటిసత్తిరెడ్డి,ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు సిర్పంగి శ్రీనివాస్,వర్కాలయాదయ్య,కృష్ణ వడ్డే సైదులు,బేత గణేష్,దామర సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలం చందేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వంత నిధులతో యూనిఫామ్‌లను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గణపతి ఆలయ ధర్మకర్త బొప్పిడి సువర్ణ మల్లారెడ్డి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫామ్‌లను అందజేయడం చాలా సంతోషంగా ఉందని, పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న తన వంతు సాయం అందజేస్తానన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మన చందేపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఏం.విజయ, జి.మనీశ్రీ, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ బోట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## నీల రవికుమార్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/దేవరకొండ:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీల రవికుమార్ జన్మదిన వేడుకలను గురువారం దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ, నీల పాండరయ్య, రాజేష్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, రుక్మారెడ్డి, బుచ్చయ్య, పురుషోత్తం, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ప్రజాపక్షం/ మర్రిగూడ :** ట్రైబల్ టీచర్ అసోసియేషన్ మర్రిగూడ మండల శాఖ అధ్యక్షులు రమావత్ విట్టల్ ప్రధాన కార్యదర్శి నేనావత్ రమేష్ నాయక్, ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదావత్ లచ్చిరాం జాయింట్ సెక్రటరీ సభావత్ వెంకట్ కుమార్ నాయక్, జిల్లా అధ్యక్షులు కేతావత్ శ్రీరామ్ ముఖ్య అతిథులుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వము ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, కోశాధికారి తిరుపతయ్య సభ్యులు లక్ పతి, ప్రియాంక పాల్గొన్నారు.

## సుగూరి కల్లమ్మ మృతి బాధాకరం



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన సుగూరి కల్లమ్మ మృతి బాధాకరం అని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం చిత్రియాల గ్రామంలో కల్లమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళుల్పించి కల్లమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి బొయపల్లి శ్రీనివాస్, మోహన్‌కృష్ణ, వెంకటయ్య, కృష్ణ, వెంకటయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## విరాళం అందజేసిన జాల బ్రదర్స్



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం నాగర్ కర్నూల్ జిల్లాలోని మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో జరగబోయే మహా యజ్ఞానికి చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, తిలక్‌రెడ్డిలు రూ. లక్ష విలువచేసే బోరు మోటార్లు, అన్నదానప్రసాదానికి 10 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేయడం జరిగింది. గురువారం ఆలయ చైర్మన్, పుజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి వారి దేవాలయానికి ఏది కావాలన్న జాల బ్రదర్స్ తక్షణమే స్పందించిప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవడం జరుగుతుందని భగవంతుడు అన్ని విధాలుగా వారికి అండగా ఉండాలని కోరుకున్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం

**ప్రజాపక్షం/దేవరకొండ:** ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిఆరెఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీల రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయం అని అన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ, నీల పాండరయ్య, రాజేష్, వెంకటేశ్వర్లు, మల్లయ్య, బుచ్చయ్య, పరుషోత్తం, కృష్ణ, ఆఫ్రోజ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

